# ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మృతి

ప్రజాశక్తి- కురుపాం రూరల్, తెనాలి

రాష్ట్రానికి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు మంగళవారం మృతి చెందారు. వారిలో విజయనగరం జిల్లా కురుపాం మాజీ ఎమ్మెల్యే వి.టి. జనార్ధన్ థాట్రాజ్ (44), గుంటూరు జిల్లా తెనాలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావి రవీంద్రనాథ్ (79) ఉన్నారు. తెనాలి మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ ఐదు నెలల కిందట హైదరాబాద్‌లోని తన కుమార్తె ఇంటికి వెళ్లారు. అస్వస్థతకు గురై అక్కడే చికిత్స పొందుతున్నారు. డయాలసిస్‌లో ఉన్న ఆయన ఆరోగ్యం విషమించడంలో హైదరాబాద్‌లోనే మృతి చెందారు. ఆయన తండ్రి రావి అమ్మయ్య తెనాలి పట్టణంలో సిపిఎం ఆవిర్భావ సందర్భంలో పని చేశారు. ఆయన స్ఫూర్తితో రవీంద్రనాథ్ వైద్యవిద్య పూర్తి చేసి తొలినాళ్లలో పేదలకు వైద్యసేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డితో ఆయనకు అత్యంత సాన్నిహిత్యం ఉంది. గుల్బర్గాలో ఎంబిబిఎస్ చదువుతున్న సమయంలో వీరు క్లాస్‌మేట్లు. వైఎస్ఆర్‌తో ఉన్న సాన్నిహిత్యంతో రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్ తరుపున 1982-86, 1987-92 మధ్య వరుసగా రెండుసార్లు మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. అనంతరం టిడిపిలో చేరి 1994లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెనాలి జిల్లా వైద్యశాలకు స్థల సేకరణ, వైద్యశాల ఏర్పాటుకు కృషి చేశారు. 2014 సాధారణ ఎన్నికలకు ముందు వైసిపికి చేరువయ్యారు. ఆ ఎన్నికల్లో వైసిపి ఓటమితో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు.


వి.టి.జనార్ధన్ థాట్రాజ్ (ఫైల్)


డాక్టర్ రావి రవీంద్రనాథ్ (ఫైల్)

ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అంత్యక్రియలు బుధవారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

విశాఖలో నివాసం ఉంటున్న థాట్రాజ్‌కు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో గుండెనొప్పి వచ్చింది. వెంటనే ఆయనను అపోలో ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఆస్పత్రికి చేరిన కొద్దిసేపటికే మృతి చెందారు. ఆయన 2009లో టిడిపి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో పుష్పశ్రీవాణి చేతిలో ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా నామి నేషన్ వేసినా, ఆయన ఎస్‌టి కాదంటూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో నామినేషన్ తిరస్కరణకు గురైంది. ఆయన భార్య ఈశ్వరి రమణి జ్యోతి విశాఖ జిల్లాలో పంచాయతీరాజ్ శాఖలో విధులు నిర్వహి స్తున్నారు. వారికి పిల్లలు లేరు. థాట్రాజ్ భౌతిక కాయానికి విజయనగరం జిల్లా పార్వతీపురంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# పూర్తయిన ఇళ్లు వెంటనే అప్పగించాలి

- నివాసం ఉన్న చోటే పట్టాలివ్వాలి
- రాష్ట్రవ్యాప్తంగా పేదల నిరసనలు

ప్రజాశక్తి- యంత్రాంగం

ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం లబ్ధిదారులు, పేదలు రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఉద్యమించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో 57 కేంద్రాల్లో ధర్నా నిర్వహించారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్, కలెక్టరేట్ సమీపంలోని ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. విజయ వాడలో 45 కేంద్రాల్లో నిరసనలు తెలిపారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌరసమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ నిర్మాణం పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే లబ్ధిదారులే గృహాలను స్వాధీనం చేసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన నాలుగు లక్షల ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. 30 లక్షల మందికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆ కార్యక్రమాన్ని మూడుసార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం లబ్ధిదారుల వాటాగా అర్హుల నుండి రూ.25 వేల నుండి లక్ష వరకు డిపాజిట్లు కట్టించుకుందని తెలి పారు. పేదలు వడ్డీకి అప్పులు తెచ్చి ఈ మొత్తాన్ని కట్టారన్నారు. అప్పులు తీర్చలేక వడ్డీలు పెరిగి, ఇళ్ల అద్దె భారం భరించలేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో పాత గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి, రేపల్లె, తెనాలిలో నిరసనలు తెలిపి అధికారులకు వినతిపత్రాలిచ్చారు. తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పిడుగురాళ్లలో గృహసముదాయం వద్ద



సిపిఎం ఆధ్వర్యాన ధర్నా చేపట్టారు. వినుకొండలో ఆర్‌డిఒకు వినతిపత్రం ఇచ్చారు. విజయనగరం జిల్లాలో విజయనగరం కార్పొరేషన్, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం మున్సిపాలిటీల్లో సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. కడప జిల్లాలో ప్రొద్దుటూరు తహశీల్దారు కార్యాలయం, గోపవరం, బద్వేలులో సచివాలయాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, తిరుపతి, మదనపల్లి, పుత్తూరుల్లో ఆందోళనలు చేపట్టారు.

కర్నూలు జిల్లాలో ఆదోని, నంద్యాల పట్టణాల్లో సచివాలయాల వద్ద నిరసన తెలియజేసి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో నిరసన తెలిపారు. అనంతపురం, గుంతకల్లు, ధర్మవరం తదితర ప్రాంతాల్లో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోని దుమ్ములపేట, పిఠాపురం మున్సిపల్ కార్యాలయం, పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. విశాఖ నగరంలో 23 కేంద్రాల్లో నిరసనలు తెలిపారు. సిపిఎం అక్కయ్యపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. భీమిలి, మధురవాడ, కంచరపాలెం, ఆరిలోవ, పెందుర్తి తదితర ప్రాంతాల్లోనూ నిరసనలు జరిగాయి. నెల్లూరు రూరల్ ప్రాంతంలోని పలు గ్రామ సచివాలయాల ఎదుట సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలు, చీమకుర్తి, కనిగిరి, గిద్దలూరులలో నిరసనలు జరిగాయి. శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, పలాస, రాజాం, పాలకొండలో తహశీల్దార్ కార్యాలయాలు, సచివాలయాల వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. తణుకులో పట్టణ పౌరసమాఖ్య ఆధ్వర్యాన నిరసన తెలిపారు.

**ఫారం నం. ఐఎన్‌సి - 26**
[కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30ని అనుసరిస్తూ]

**ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కంపెనీ నమోదిత కార్యాలయం మార్పు కొరకు వార్తాపత్రికలో ప్రచురించబడిన ప్రకటన**

**బిఫోర్ ది రీజినల్ డైరెక్టర్, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ - సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 యొక్క సబ్ - రూల్ (5) యొక్క క్లాజ్ (ఎ) విషయంలో**

**మరియు**

**మెస్సర్స్ పిహెచ్‌బి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్** విషయంలో (సిఐఎన్: **U70103AP2017PTC106766**) నమోదిత కార్యాలయం, ప్లాట్ నం.8, 4వ క్రాస్ స్ట్రీట్ విద్యానగర్ కాలనీ, తిరుపతి-517502, చిత్తూరు ఆంధ్రప్రదేశ్, ఇండియా

**- పిటిషనర్**

సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రాని"కి తన నమోదిత కార్యాలయంను మార్చుటకు కంపెనీకి వీలుగా 20.07.2020న కంపెనీ తన నమోదిత కార్యాలయం వద్ద జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద ప్రత్యేక తీర్మానాలు జారీ చేస్తూ మెమోరిండమ్ ఆఫ్ అసోసియోషన్ యొక్క ప్రత్యమ్నయ నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తుచేయుటకు కంపెనీ ప్రతిపాదించింది.

కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు వలన ఏ వ్యక్తి ఆసక్తికైనా భంగం వాటిల్లుతుందని భావించిన యెడల వ్యతిరేకించుటకు గల ఆధారాలు మరియు అతను/ఆమె యొక్క ఆసక్తిని తెలియజేస్తూ, ఫైలింగ్ ఇన్వెస్టర్ కంప్లెయింట్ ఫారం ద్వారా మద్దతుగా అతను/ఆమె అభ్యంతరాలను ఎంసిఎ-21 పోర్టల్ (**www.mca.gov.in**) లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500 068, ఫోన్: 040 29804127, 29803127 (కార్యాలయం) ఇమెయిల్: **rd.ser@mca.gov.in** వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు రోజుల లోపల దిగువ సూచించిన చిరునామా వద్ద గల దరఖాస్తు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయంనకు ఒక ప్రతితో పాటు పంపించవలెను.

**పిహెచ్‌బి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున**
(సిఐఎన్: **U70103AP2017PTC106766**)
**దేవి హరిబాబు గాయని**
మేనేజింగ్ డైరెక్టర్, డిఐఎన్: 07572378
నమోదిత కార్యాలయం పూర్తి చిరునామా:
ప్లాట్ నం.8, 4వ క్రాస్ స్ట్రీట్ విద్యానగర్ కాలనీ, తిరుపతి-517502, చిత్తూరు ఆంధ్రప్రదేశ్, ఇండియా
**తేది: 22.07.2020** **ప్రదేశం: తిరుపతి**

# రాష్ట్రంలో 4,944 కరోనా కొత్త కేసులు

## 62 మంది మృతి

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. రోజురోజుకూ కేసులతో పాటు మరణాలు కూడా పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

మంగళవారం ఉదయానికి గత 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 4,944 కొత్త కేసులు నమోదు కాగా 62 మంది మృతిచెందారు. గత 24 గంటల్లో 37,162 మందికి పరీక్షలు నిర్వహించారు. మంగళవారం నాటికి రాష్ట్రంలో కరోనా బాధితుల సంఖ్య 58,668కు చేరింది. వీరిలో 25,574 మంది కోలుకుని డిశార్జ్ అయ్యారు. ఇంకా 32,336 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒక్కరోజే 1,232 మంది డిశార్జ్ అయ్యారు. మంగళవారం అత్యధికంగా పశ్చిమగోదావరి జిల్లాలో 623, గుంటూరులో 577, చిత్తూరులో 560, తూర్పుగోదావరిలో 524, కర్నూల్లో 515 కేసులు నమోదయ్యాయి. తూర్పుగోదావరి జిల్లాలో పది మంది చనిపోగా, విశాఖపట్నంలో తొమ్మిది మంది, చిత్తూరులో ఎనిమిది మంది, శ్రీకాకుళంలో ఏడుగురు, అనంతపురం, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఆరుగురేసి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఐదుగురేసి, కర్నూల్లో నలుగురు, కడప, విజయనగరం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు. దీంతో రాష్ట్రంలో మొత్తం మరణాల సంఖ్య 758కు చేరింది.

### హోం క్వారంటైన్‌లోకి విజయసాయిరెడ్డి

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి హోమ్ క్వారంటైన్‌లోకి వెళ్లారు. ఈ మేరకు విజయసాయిరెడ్డినే ట్విట్టర్‌లో తాను వారం పదిరోజులపాటు కోవిడ్ వల్ల హోం క్వారంటైన్‌లోకి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఫోన్‌లో కూడా అందుబాటులో వుండనని ఎంతో అత్యవసరం అయితే తప్ప ఫోన్ చేయవద్దంటూ విజయసాయిరెడ్డి మంగళవారం రాత్రి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దీంతో విజయసాయిరెడ్డికి కరోనా పాజిటివ్ వచ్చినట్లుగా వైకాపా శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

# యుఏఇలో ఐపిఎల్

- ప్రభుత్వ అనుమతికి ఎదురుచూపు
- పాలకమండలి ఛైర్మన్ బ్రిజేష్ పటేల్

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఇండియన్ ప్రిమియర్‌లీగ్ (ఐపిఎల్) యుఏఇ వేదికగా జరగనుందని ఐపిఎల్ పాలకమండలి ఛైర్మన్ బ్రిజేష్ పటేల్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) అన్ని ఫ్రాంచైజీలకు ఈ ఏడాది ఐపిఎల్‌ను విదేశీ వేదికపై నిర్వహిస్తామని ఇప్పటికే సమాచారం ఇచ్చేసిందని, ప్రభుత్వ అనుమతి కోసం మాత్రమే ఎదురు చూస్తున్నామని ఆయన తెలిపారు. అనుమతి లభించిన వెంటనే తేదీలను ఖరారు చేస్తామన్నారు. భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడానికి స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్(ఎస్ఒపి) పాలకమండలి సమావేశం వచ్చే వారంలో సమావేశం కానుందన్నారు. ప్రభుత్వ అనుమతి లభించిన వెంటనే వచ్చే వారంలో అన్ని ఫ్రాంచైజీ యాజమాన్యాలతో సమావేశమై అధికారి కంగా వేదిక, తేదీలను ఖరారు చేస్తామన్నారు. ఈ సీజన్ ఐపిఎల్ ఆతిథ్యానికి శ్రీలంకతోపాటు యుఏఇ కూడా ముందుకొచ్చిందని, మౌళిక సదుపాయాల పరంగా చూస్తే.. శ్రీలంకకంటే ఎమిరేట్స్ బెటర్ అని ఫ్రాంచైజీలు అభిప్రాయపడ్డాయన్నారు. ఆసియాకప్, అంతర్జాతీయ మ్యాచ్‌లతోపాటు 2014 ఐపిఎల్‌కు ఆతిథ్యమిచ్చిన అనుభవం యుఏఇకి ఉందని, హోటళ్లు, రవాణా, విమాన సర్వీసులు అన్ని అందుబాటులో ఉంటాయన్నారు. ఒకవేళ అక్కడ ఐపిఎల్ నిర్వహిం చడం కుదురకపోతే స్టేడియంల డోర్లు మూసేసి (ప్రేక్షకులకు అనుమతి లేకుండా) భారత్‌లోనైనా టోర్నీని జరిపి తీరుతామని బ్రిజేష్ అన్నారు. అలాగే, సెప్టెంబర్ 28నుంచి నవంబర్ 8 వరకు ఐపిఎల్‌ను నిర్వహిస్తే మంచిదని తాను అభిప్రాయపడుతున్నట్లు చెప్పుకొచ్చారు.

# 'వివేకా' పడక, స్నానపు గదుల పరిశీలన

## బ్లూప్రింట్ కోసం టౌన్ ప్లానింగ్ అధికారుల సాయం

ప్రజాశక్తి - పులివెందుల (కడప)

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య జరిగిన ప్రదేశాన్ని ఎసిబి అధికారులు మంగళవారం మరోమారు క్షుణ్ణంగా పరిశీలించారు. వివేకా హత్యకు గురైన పడక, స్నానపు గది, పరిసర ప్రాంతాలను, పులివెందుల టౌన్ ప్లానింగ్ అధికారుల సాయంతో బ్లూ ప్రింట్ కోసం పరిశీలించారు.వివేకా సతీమణి సౌభాగ్యమ్మ, కుమార్తె సునీతలతో మరోమారు సిబిఐ అధికారులు చర్చించినట్లు తెలిసింది. హత్య కేసుకు సంబందించిన పూర్తి వివరాలను తెలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివేకా కుమార్తె చెప్పినట్లు సమాచారం. బుధవారం నుంచి కీలక వ్యక్తులను విచారించనున్నట్లు సమాచారం. సునీత పిటిషన్‌లో పేర్కొన్న ప్రతివాదులను తొలుత విచారించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఆ తర్వాత విడివిడిగా కీలక వ్యక్తులను, అనుమానితులను విచారించనున్నట్లు సమాచారం. ఇప్పటికే హత్య కేసుకు సంబంధించి రికార్డులను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హత్య కేసుకు సంబంధించి రికార్డులను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. పలుమార్లు సిట్ అధికారులతో భేటీ అయి పూర్తి వివరాలను సేకరించారు. హత్య ముందు, ఆ తర్వాత జరిగిన పరిణామాలపై అధ్యయనం చేసినట్లు తెలిసింది.

**ఫారం నం. ఐఎన్‌సి - 26**
[కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30ని అనుసరిస్తూ]

**ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కంపెనీ నమోదిత కార్యాలయం మార్పు కొరకు వార్తాపత్రికలో ప్రచురించబడిన ప్రకటన**

**బిఫోర్ ది రీజినల్ డైరెక్టర్, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ - సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 యొక్క సబ్ - రూల్ (5) యొక్క క్లాజ్ (ఎ) విషయంలో**

**మరియు**

**మెస్సర్స్ గాయని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్** విషయంలో (సిఐఎన్: **U70200AP2017PTC106758**) నమోదిత కార్యాలయం, ప్లాట్ నం.8, 4వ క్రాస్ స్ట్రీట్ విద్యానగర్ కాలనీ, తిరుపతి-517502, చిత్తూరు ఆంధ్రప్రదేశ్, ఇండియా

**- పిటిషనర్**

సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రాని"కి తన నమోదిత కార్యాలయంను మార్చుటకు కంపెనీకి వీలుగా 20.07.2020న కంపెనీ తన నమోదిత కార్యాలయం వద్ద జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద ప్రత్యేక తీర్మానాలు జారీ చేస్తూ మెమోరిండమ్ ఆఫ్ అసోసియోషన్ యొక్క ప్రత్యమ్నయ నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తుచేయుటకు కంపెనీ ప్రతిపాదించింది.

కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు వలన ఏ వ్యక్తి ఆసక్తికైనా భంగం వాటిల్లుతుందని భావించిన యెడల వ్యతిరేకించుటకు గల ఆధారాలు మరియు అతను/ఆమె యొక్క ఆసక్తిని తెలియజేస్తూ, ఫైలింగ్ ఇన్వెస్టర్ కంప్లెయింట్ ఫారం ద్వారా మద్దతుగా అతను/ఆమె అభ్యంతరాలను ఎంసిఎ-21 పోర్టల్ (**www.mca.gov.in**) లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500 068, ఫోన్: 040 29804127, 29803127 (కార్యాలయం) ఇమెయిల్: **rd.ser@mca.gov.in** వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు రోజుల లోపల దిగువ సూచించిన చిరునామా వద్ద గల దరఖాస్తు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయంనకు ఒక ప్రతితో పాటు పంపించవలెను.

**గాయని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున**
(సిఐఎన్: **U70200AP2017PTC106758**)
**దేవి హరిబాబు గాయని**
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 07572378
నమోదిత కార్యాలయం పూర్తి చిరునామా:
ప్లాట్ నం.8, 4వ క్రాస్ స్ట్రీట్ విద్యానగర్ కాలనీ, తిరుపతి-517502, చిత్తూరు ఆంధ్రప్రదేశ్,ఇండియా
**తేది: 22.07.2020** **ప్రదేశం: తిరుపతి**

# మరిన్ని పిఎస్‌యులు ప్రైవేటుపరం..!

- కార్పొరేట్లకు కట్టబెట్టే యోచన
- కేంద్ర నూతన ప్రైవేటీకరణ విధానంపై నిపుణులు

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ సంస్థ(పిఎస్‌యు)లను పూర్తిగా ప్రైవేటీకరణ చేసే దిశగా కేంద్రంలోని మోడీ సర్కార్ అడుగులు వేస్తోంది. ఇందుకుగానూ ఒక నూతన పాలసీని తీసుకువచ్చే పనిలో ఉంది. దీని వలన ఇంధన, ఇంజనీరింగ్, భారీ పరికరాల ఉత్పత్తి రంగంలోని పిఎస్‌యులు తీవ్రమైన ప్రయివేటీకరణ ప్రభావాన్ని చవిచూడాల్సి వస్తుందని, దాదాపు ఈ సంస్థలన్నీ కార్పొరేట్ల చేతుల్లోకి పోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ఇండియన్ రైల్వేస్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ), ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సిఐ) వంటి సంస్థలు ప్రభుత్వ నియంత్రణలో ఉండే అవకాశం ఉంటుందని, వాటికి నిర్ధిష్ట కేంద్ర చట్టాల మద్దతు ఉన్న సంస్థలు అని ప్రస్తుతానికి చెబుతున్నప్పటికీ భవిష్యత్తులో ఈ సంస్థలను కూడా ప్రైవేటుపరం చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే ఇప్పటికే పలు మార్గాల్లో నడిచే రైలు సర్వీసులను ప్రైవేటుకు కట్టబెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

వ్యూహాత్మకం, వ్యూహాత్మకం కాని రంగాలను వర్గీకరించేలా కేంద్ర ప్రభుత్వ కొత్త పాలసీ ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వూహాత్మక విభాగంలో 16 రంగాలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి రంగంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థను మాత్రమే ఉంచాలని మోడీ సర్కార్ యోచిస్తోంది. ఈ నెలాఖరులో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు భావిస్తున్న ప్రభుత్వ కొత్త ప్రైవేటీకరణ పాలసీలో కీలకమైన అణుశక్తి, అంతరిక్ష రంగంలోకి కూడా ప్రైవేటు వ్యక్తుల ప్రవేశం ఉంటుందని సమాచారం. ప్రభుత్వం గుర్తించిన 16 వ్యూహాత్మక రంగాల్లో హెవీ అండ్ మీడియం ఇంజినీరింగ్ సెక్టార్ పరిధిలోకి వచ్చే భారత్ హెవీ ఎలక్ట్రికల్స్(బిహెచ్ఇఎల్) కూడా ఒకటి. ప్రభుత్వ యోచన ప్రకారం పిఎస్‌యు ట్యాగ్ ఒక సంస్థకే ఇచ్చే అవకాశం ఉన్నందున కొత్త పాలసీలో బెల్‌కు ప్రయివేటీకరణ నుంచి ఎటువంటి మినహాయింపులు ఇవ్వదు. అయితే దేశీయ ఉత్పత్తికి సంబంధించి మేకిన్ ఇండియాలో కీలంగా ఉన్నందున ఈ సంస్థను ప్రస్తుతానికి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### భారీయెత్తున ప్రైవేటీకరణ లేదా విలీనం

నూతన పాలసీ పెట్రోలియం శుద్ధి, మార్కెటింగ్, క్రూడాయిల్ వెలికితీత, పవర్ ఉత్పత్తి, బొగ్గు, ఖనిజాలు వంటి రంగాలను భారీ యెత్తున ప్రవేటీకరణ లేదా, విలీనం చేసే అవకాశం అందిస్తుంది. వీటిలో ఎక్కువ రంగాలు ఒకటి కంటే ఎక్కువ ప్రభుత్వ రంగ సంస్థ(పిఎస్‌యు)లను కలిగి ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో నాలుగు పిఎస్‌యులు కూడా కలిగి ఉన్నాయి. ప్రస్తుతానికి అయితే వ్యూహాత్మక రంగానికి ఎటువంటి స్పష్టమైన నిర్వచనం లేదు. కొన్ని నియంత్రణ ప్రయోజనాల ప్రకారం అంతరిక్షం, అణుశక్తి రంగాలు ఇందులో భాగంగా పరిగణించే అవకాశం ఉంది.

### నిర్వహణ ఖర్చులు తగ్గించే పేరుతో..

వ్యూహాత్మకం కాని రంగాలుగా భావించే 'హోటల్, పర్యాటక సేవలు', 'వాహనాలు, పరికరాల రవాణా', 'పారిశ్రామిక, వినిమయ వస్తువులు', 'ట్రేడింగ్, మార్కెటింగ్'లకు చెందిన అన్ని సంస్థలను ప్రభుత్వం ఒక నిర్ణీత వ్యవధిలోగా ప్రైవేటుపరం చేయనుంది. ఎయిరిండియా వ్యూహాత్మక అమ్మకాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన విషయం తెలిసిందే. కేంద్ర ఆర్థిక మంత్రి ఇటీవల ప్రతిపాదించిన ప్రైవేటీకరణ పాలసీ ప్రకారం వ్యూహాత్మక రంగంలో కనీసం ఒక్క కంపెనీ ఉండే అవకాశం ఉంటుంది. ఇదే సమయంలో ఇందులో ప్రైవేటు వ్యక్తులను కూడా అనుమతిస్తామని పేర్కొన్నారు. నిర్వహణ ఖర్చులను తగ్గించు కునేందుకు వ్యూహాత్మక రంగాల్లో కేవలం 1 నుంచి నాలుగు సంస్థలను మాత్రమే ప్రభుత్వ రంగంలో ఉంచేలా, ఇతర సంస్థలను ప్రయివేటీకరించడమో లేదా ఏకీకరణ చేయడమో చేస్తామని ఆమె తెలిపారు.

### పెట్టుబడుల ఉపసంహరణలో కేంద్రం

కేంద్రంలోని మోడీ సర్కార్ ఇప్పటికే పలు ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులను ఉపసంహ రించుకునే ప్రక్రియను ఉధృతం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ప్రభుత్వ కొత్త ప్రైవేటీకరణ పాలసీ రానున్న కాలంలో ప్రభుత్వానికి సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. పలు సంస్థల్లో ప్రభుత్వ వాటాల అమ్మకం ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయల పన్నేతర రెవెన్యూ రాగా, 2018- 19లో అది రూ.85 వేల కోట్లు, 2019-20లో రూ.50,300 కోట్లుగా ఉంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో అయితే రూ.2.1 లక్షల కోట్ల మేర పెట్టుబడులను ఉపసంహరించాలని మోడీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. మార్చి 31, 2019 నాటికి దేశంలో మొత్తం 249 ప్రభుత్వ రంగ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

# పోలవరం పునరావాసానికి అప్పు

## రూ. 3000 కోట్ల కోసం నబార్డ్‌కు వినతి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితుల పునరాసావానికి అప్పు చేయాలని రిష్ట ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మూడు వేల కోట్లు రుణంగా ఇవ్వాలని నాబార్డ్‌కు లేఖ రాసింది. సెప్టెంబర్‌లోగా పునరావాస పనులు పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు ఈ రుణం ఉపయోగ పడుతుందని లేఖలో పేర్కొన్నారు. ఇదే సమయంలో పునరావాసానికి సంబంధించిన వ్యయాన్ని కేంద్రమే భరించేందుకు అంగీకరించిందని లేఖలో ఆర్థికశాఖ పొందుపరచడం విశేషం. గత ఏడాది కాలంగా పోలవరం పనులు దాదాపు ఆగిపోయిన నేపథ్యంలో పునరాసావం పనులు కూడా నిలిచి పోయాయి. హెడ్‌వర్క్స్ పనులు పూర్తి చేయాలంటే ముందుగా పునరావాసం పనులు కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. పనులు జరగకపోవడం వల్ల కేంద్రం నుంచి కూడా నిధులు పెద్దగా రావడంలేదని అంటున్నారు. అందుకే ముందుగా నాబార్డ్ నుంచి రివాల్వింగ్ లోన్ పేరిట మూడువేల కోట్లు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

త్వరగా ఈ రుణం అందితే తద్వారా పునరావాసం పనులు వేగవంతం చేయాలని భావి స్తున్నట్లు ఆర్థికశాఖ తన లేఖలో పేర్కొంది. కొవిడ్ కారణంగా రాష్ట్రంలో ఆదాయం గణనీయంగా పడిపోయిందని, ఇప్పటికిప్పుడు పోలవరం కోసం భారీగా ఖర్చు చేసే పరిస్థితి లేదని పేర్కొంది. అందుకే ముందస్తు వ్యయం కింద రుణాన్ని మంజూరు చేయాలని తన లేఖలో పేర్కొనడం గమనార్హం. ఈ రుణాన్ని ఆర్ఐడిఎఫ్ రుణాల ద్వారా వస్తున్న వడ్డీకి ఇవ్వాలని కూడా కోరడం విశేషం.

# అధికారుల్లో అనాసక్తి

## సిసిఎల్ఏకు మాజీ డిప్యూటీ సిఎం లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆర్ఎస్ఆర్ ధృవీకరణ దిద్దుబాటు కార్యక్రమంపై అధికారుల్లో ఆసక్తి తగ్గింది. మాజీ డిప్యూటీ సిఎం సుభాష్‌చంద్రబోస్ ఈ విషయాన్ని స్వయంగా ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ) సిసిఎల్ఏకు లేఖ రాయడం చర్చనీయాంశం అయింది. 2020 జూలై నెలాఖరులోగా ఈ పనిని పూర్తిచేయాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండుసార్లు ఆదేశాలు ఇచ్చినప్పటికీ నేటి వరకు ఒక్క శాతంలోపు గ్రామాలను మాత్రమే రాష్ట్రంలో జాయింట్ కలెక్టర్లు పూర్తి చేయడం పట్ల ప్రభుత్వం తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సిఎం ఆదేశాలను ఎందుకు జిల్లా అధికారులు భేఖాతరు చేస్తున్నారనే విషయంపై చర్చ జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయని అధికారులపై చర్యలు ప్రారంభిస్తే ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టే అవకాశం ఉంటుందని ప్రభుత్వ పెద్దలు ఆలోచనలో ఉన్నారు. ఆన్‌లైన్ నివేదిక ప్రకారం, 32 లక్షల ఎకరాలకు సంబంధించి మాన్యువల్ ఆర్ఎస్ఆర్, ఆన్‌లైన్ ఆర్ఎస్ఆర్‌ను పరిశీలిస్తే రికార్డులు సరిపోవడం లేదని తేలింది.

# న్యాయవాదులకు ప్రత్యేకంగా ఆసుపత్రులు కేటాయించలేం

## హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి, అమరావతి

కరోనా వైరస్ ఉధతి నేపథ్యంలో న్యాయవాదులకు వైద్యసహాయం అందించేందుకు ప్రత్యేకంగా ఆసుపత్రులు కేటాయించే ప్రతిపాదనకు ప్రభుత్వం వద్ద లేదని అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ హైకోర్టుకు నివేదించారు. న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలకు, వారి కుటుంబ సభ్యులకు విడిగా ఆస్పత్రులను కేటాయించలేమని, అయితే వారికి పూర్తి స్థాయిలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కరోనా కరోనా కష్టకాలంలో న్యాయవాదులను ఆదుకునేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లను విడుదల చేసిందని, ఈ నిధులను పంపిణీకి మార్గదర్శకాల కోసం అడ్వకేట్ జనరల్ సారథ్యంలో బార్ కౌన్సిల్ చైర్మన్, మరో ముగ్గురు బార్ కౌన్సిల్ సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు అయ్యిందన్నారు. ఈ వివరాలు నమోదు చేసుకున్న చీఫ్ జస్టిస్ జీకే మహేశ్వరి, జస్టిస్ బి. కష్ణమోహన్ లతో కూడిన డివిజన్ బెంచ్ పూర్తి వివరాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# 'తూర్పు'లో దారుణం



- దళిత యువకుడికి పోలీస్ స్టేషన్లో శిరోముండనం
- ఎస్ఐ కానిస్టేబుళ్లు సస్పెన్షన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం, కోరుకొండ

తూర్పుగోదావరి జిల్లాలో దళిత యువకుని పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. ఇసుక లారీని అడ్డుకున్నాడనే నెపంతో దళిత యువకుడిని చితకబాది, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి శిరోముండనం చేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనకు సంబంధించి స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... సీతానగరం మండలం మునికూడలిలో ఈ నెల 18వ తేదీ రాత్రి ఇసుక లారీ ఢీకొనడంతో విజయ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో, ఆ గ్రామానికి చెందిన దళిత యువకుడు ఇండగమిల్లి వరప్రసాద్ ఆ లారీని అడ్డుకున్నాడు. దీంతో, ట్రాఫిక్ స్తంభించింది. ఈ నేపథ్యంలో అదే సమయంలో అటుగా వచ్చిన స్థానిక వైసిపి నాయకుడు కవల కష్ణమూర్తి, అతని అనుచరులు అడపా పుష్కర్, దుర్గయ్యలకు, వరప్రసాద్‌కు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఫిరోజ్ ఖాన్ సోమ వారం మధ్యాహ్నం వర ప్రసాద్‌ను స్టేషన్‌కు తీసుకెళ్లి చితకబాదారు. అనంతరం శిరో ముండనం చేసి ఇంటికి పంపేశారు. తీవ్రంగా గాయపడిన వరప్రసాద్ మంగళవారం రాజ మహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో చేరాడు. తనకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో, ఎస్ఐతోపాటు కానిస్టేబుళ్లు రామచంద్రరావు, గాంధీని ఎస్‌పి సస్పెండ్ చేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర డిజిపి గౌతంసవాంగ్ ఆదేశించారు. పోలీసుల తీరును నిరసిస్తూ దళిత సంఘాలు మంగళవారం రాత్రి ఆందోళనకు దిగాయి. ఈ ఘటనపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం (రాజమహేంద్రవరం) జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్, కాకినాడ నగర కార్యదర్శి జి.సత్యానందం డిమాండ్ చేశారు.

**విస్టా ఫార్మాసిటికల్స్ లిమిటెడ్**
VISTA
నమోదిత కార్యాలయం: ప్లాట్ నంలు. 10 నుండి 14 మరియు 16 నుండి 20, టిఎస్ఐఐసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోపలాయిపల్లి (గ్రామం), నార్కెట్‌పల్లి (మండలం), నల్గొండ (జిల్లా)-508254, టి.ఎస్, ఇండియా.
CIN No.L24239TG199IPLC012264
కార్పొరేట్ కార్యాలయం చిరునామా: 7-1-212/ఎ/70, ప్లాట్ నం: 85, శివ్‌బాగ్, అమీర్‌పేట, హైదరాబాద్-500 016.

**నోటీసు**

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యూలేషన్ 2015 యొక్క రెగ్యూలేషన్ 47కు అనుగుణంగా కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం సోమవారం, జూలై 29, 2020న సా.04.30 గం.లు. కంపెనీ కార్పొరేట్ కార్యాలయం 7-1-212/ఎ/70, 1వ అంతస్తు, ప్లాట్ నం 85, శివ్‌భాగ్, అమీర్‌పేట, హైదరాబాద్-500016, తెలంగాణ వద్ద నిర్వహించబడునని షెడ్యూలు చేయబడింది. మార్చ్ 31, 2020న ముగిసిన త్రైమాసికం మరియు వార్షికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు, ఆడిట్ కమిటీ సిఫారసుల మేరకు ఇతర విషయాలలో, పరిగణించి, అమోదించి మరియు రికార్డ్‌గా తీసుకోవడం జరిగింది. ఈ నోటీసు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ పై కూడా ఉంచబడింది.

ధన్యవాదములు,
విస్టా ఫార్మాసిటికల్స్ లిమిటెడ్
సం/- డా.ధనంజయ అల్లి, మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00610909

ప్రదేశం : హైదరాబాద్,
తేది : 21.07.2020

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

**Laurus Labs Limited**

**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam – 531021, Andhra Pradesh
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad – 500 034, Telangana
Phone: +91 40 3980 4333; Fax: +91 40 3980 4320
**Email:secretarial@lauruslabs.com;Website:www.lauruslabs.com**
**CIN: L24239AP2005PLC047518**

**NOTICE**

NOTICE is hereby given, pursuant to Regulation 29 and 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that a meeting of the Board of Directors of the Company will be held on Thursday, July 30, 2020, inter-alia, to consider and approve the Un-audited Financial Results of the Company for the quarter ended June 30, 2020.

Further the Notice is also available on the website of the Company at www.lauruslabs.com.

By Order of the Board
**For Laurus Labs Limited**
Sd/- G. Venkateswar Reddy
Company Secretary

**Place: Hyderabad**
**Date: July 21, 2020**